విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 04, జూన్ -2025 4 పేజీలు

లోకేష్‌ను కలిసినఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబును ఈ రోజు అమరావతిలో మర్యాద పూర్వకంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా యువగళం అనుభవాలతో కూడిన ది వాయిస్ ఆఫ్ పీపుల్ పుస్తకాన్ని అందజేశారు. రాష్ట్రం నరకకూపంగా మారిన రోజుల్లో లోకేష్ బాబు చేసిన యువగళం పాదయాత్ర ఆయన రాజకీయ జీవితంలోనే కాదు రాష్ట్ర రాజకీయ చరిత్రలోనూ ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. సుదీర్ఘ కాలం పాటు రాజకీయం చేస్తే వచ్చే అనుభవం లోకేష్ బాబుకి ఒక్క యువగళంతో సాధ్యమైంది. దేవుడి ఆశీస్సులు, ప్రజల దీవెనలతో ఆయనకు మంచి భవిష్యత్తు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

శ్రీ వెంగమాంబ తల్లి బ్రహ్మోత్సవాలకు వెంకయ్యనాయుడుకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఉదయగిరి: దుత్తలూరు మండలం నర్రవాడలో వెలసిన శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈనెల 15నుంచి 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హైదరాబాదులోని నివాసానికి స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్, నర్రవాడ మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడుతో కలిసి కుటుంబ సమేతంగా తరలిరావాలని ఆహ్వానం అందించారు. అనంతరం రెండు గంటల పాటు సుదీర్ఘంగా దేశ, రాష్ట్రాల రాజకీయాలు, ఉదయగిరి అభివృద్ధిపై ఎమ్మెల్యేకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఉదయగిరి ప్రాంతం పాతతరం నేతల పేర్లతో సహా తెలియజేసి వారిని అడిగినట్లు తెలియజేశారు.

మైపాడుబీచ్‌లో యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్ : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ భాగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్దయోగాంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతిరెడ్డి, ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్‌లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నందుకొని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో 2000 మందికి పైగా పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైపాడు సముద్ర తీరంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్‌లో ఆయుష్, యోగా మిత్ర మండలికి చెందిన యోగా గురువులు వేలాదిగా విచ్చేసి సామూహిక యోగా కార్యక్రమంలో యోగాసనాలు వేయించారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం యోగ తోనే సాధ్యమన్నారు. నేటినుండి ప్రారంభమయ్యే గ్రామ, వార్డు స్థాయిల యోగ శిక్షణలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ మాత్రమే సమాధానమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. వాకింగ్ చేయలేని వారు ఇంట్లోనే వుంటూ యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడు కోవచ్చని సూచించారు. యోగాంధ్ర ద్వారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సంకల్పం సాకారం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. యోగాంధ్ర లాంటి ఈవెంట్ల సందర్భాలలో మొక్కుబడిగా కాకుండా ప్రతి నిరంతర యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షిం చుకోవాలని కోరారు. జిల్లాలో 8 లక్షలకు

2

అమృత్ పథకంలో భారీ స్థాయిలో అవినీతి

- జర్నలిస్టుల ముసుగులో అమృత్ పైలాన్ విధ్వంసం
- వాస్తవాలు తెలియజేయడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత
- ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏడాదిలోనే అభివృద్ధి పథంలో కావలి
- గత ఐదేళ్ల విధ్వంసక పరిపాలన పై మండిపడ్డ కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రవేశ పెట్టిన అమృత్ పథకం పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుందని, కోట్ల రూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. జూన్ 4వ తేదికి ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు,

2

ఘనంగా సోమిరెడ్డిరాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ మండల నాయకులు మంగళవారం మండల పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీ అభివృద్ధికి ఆయన ఎంత కృషి చేస్తున్నారన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాలను కాకుండా, ప్రభుత్వ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్థాయికి ఆయన ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టిడిపి తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ మాట్లాడుతూ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 1992లోని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన బ్రహ్మదేవం పంచాయతీలో ప్రచారం చేయడం జరిగిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు తండ్రితో కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, బోలిగర్ల శ్రీను, అక్కయ్య గారి ఏడుకొండలు, శంకర్, ముసునూరురామ్మోహన్ రెడ్డి, పడాల నర్సారెడ్డి, విజీలు రెడ్డి, ఆలూరు విష్ణువర్ధన్ రావు, దీనయ్య, అలి ముత్తు, వడ్డీ పాలెం బాబులు, శోభన్, రవి, పెడకాల మోహన్ రావు, బొబ్బేపల్లి అంకయ్య, నారికేళ్ళపల్లి నాయకులు, మండలంలోని పలు పంచాయతీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెన్నుపోటుకు.. గొడ్డలి వేటుకు.. కోడి కత్తికి కేరాఫ్ జగన్ రెడ్డి

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఘాటు విమర్శలు

విశాలాంధ్ర-ఉదయగిరి : వెన్నుపోటుకు.. గొడ్డలి వేటుకు.. కోడి కత్తి డ్రామాకు కేరాఫ్ వైయస్ జగన్ రెడ్డి అని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఘాటు విమర్శలు చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో జగన్‌పై విరుచుకుపడ్డారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, తల్లికి చెల్లికి, కాంగ్రెస్ పార్టీకి, నమ్ముకున్న ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. లాలించి, ఎత్తుకొని ఆడించి, నడిపించిన, సొంత బాబాయ్‌ను గొడ్డలి వేటితో హతమార్చాడని, కోడి కత్తి డ్రామా పండించి రాష్ట్ర ప్రజలను మోసం చేసి సానుభూతి తెచ్చుకొని అధికారం చేపట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, సొంత లాభం కోసం, రాష్ట్రంలో మద్యం మైనింగ్, ఇసుకను కొల్లగొట్టి కోట్లు గడిచారన్నారు, నా ఎస్సీ నా ఎస్టీ నా బీసీ అంటూ ప్రగల్బాలు పలికి, వారి నిధులు పక్కకు నెట్టి వారికి వెన్నుపోటు పొడిచిన ఘనుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. కుంభకోణాలతో పీకల లోతు కూరుకుపోయి ప్రజల దృష్టి మళ్లించడం కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీతో అందలమెక్కి కోట్లు గడించి ఆ పార్టీకే వెన్నుపోటు పొడిచి, వైసిపి పార్టీ స్థాపించిన శివకుమార్‌ను మట్టి కరిపించారన్నారు. పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ రద్దుచేసి మెగా డీఎస్సీ పై మాట మార్చి, మద్యపాన నిషేధంపై మాట తప్పి విషపూరితమైన మద్యాన్ని అమ్మి, మాట మార్చారు, మడమ తిప్పారని ఎమ్మెల్యే అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగం నడిపి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారన్నారు. రాష్ట్రంలో జోడి ప్రభుత్వం కేంద్ర సహకారంతో రాష్ట్రం డబల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. కూటమి సంవత్సరం పాలనలో 70 శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. మొదటి నెలలోనే 4వేల పింఛన్ పెంచి ఏడాదికి 34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అధికారం చేపట్టిన వెంటనే యుద్ధపాతిపదికన రోడ్ల గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్లు రోడ్లు బాగు చేశామన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్నా క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. 21 దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ధాన్యం రైతుల 1674 కోట్ల బకాయిలను విడుదల చేశామన్నారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాలలో 73 పథకాలు పునరుద్ధించారు అన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించమన్నారు. అదే విధంగా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు నిరంతరం సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రమిస్తు న్నారని తెలిపారు. అదేవిధంగా

2

మైపాడుబీచ్‌లో యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్ : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పైగా యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్టర్ కావడం ప్రజలలో ఆరోగ్యం పట్ల పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమన్నారు. యోగాంధ్ర లాంటి ప్రజా హిత కార్యక్రమాల గురించి సచివాలయాల పరిధిలో గ్రామ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ అనూష, జిల్లా పర్యాటక శాఖా అధికారి ఉషశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఇందుకూరుపేట, బుచ్చి రూరల్, టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, జనసేన నాయకులు గుడిహరికుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కోడి కత్తికి కేరాఫ్ జగన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి పునర్నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ పాటుపడుతున్నారు అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధికి సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాల అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పాటుపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఇప్పటికే 160 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, గోకులాలు, తదితర కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేశామన్నారు. ఫ్లోరైడ్ బారి నుండి ప్రజలను రక్షించేందుకు 22 వాటర్ ప్లాంట్లను నూతనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా యువత ఉపాధి కోసం, పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్నామని, త్వరలోనే పరిశ్రమలు స్థాపిస్తామని తెలిపారు. ఉదయగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తూ, వారి సేవలో పరితపిస్తున్నట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టిన వైసిపి పార్టీ నేతలకు నాయకులకు బుద్ధి రాలేదని, వారికి బుద్ధిని ప్రసాదించాలని, దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణలో బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కందుకూరు: మంగళవారం కందుకూరు వైయస్సార్సీపి కార్యాలయంలో జూన్ 4న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ ఉమామహేశ్వరి

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో మంగళవారం ఆషాడే సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు, అనంతరం డిఐఓ ఉమా మహేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పిల్లలకు వ్యాక్సిన్లు సరైన సమయంలో వెయ్యాలని, గర్భవతులకు అబాకార్డులు పెండింగ్ లేకుండా చూడాలని పలు సూచనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, సూపర్వైజర్ రఘురామయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి బాలకొండయ్య , ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

చెరువును సైతం ఆక్రమిస్తున్న భూ బకాసురులు..?

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి గ్రామంలోన సర్వే నెంబర్ 56 లో చెరువు పోరంబోకు భూములు, 3 ఎకరాలు ఆక్రమించి చెరువుకు పది అడుగులపైనే మట్టి కట్టలు పోసి పంట వేయుటకు అదే గ్రామానికి చెందిన కొందరు సిద్ధం చేశారు.. గతంలో సెప్టెంబర్ నెల 2024 కూడా ఇదే చెరువు పోరంబోకు ఆక్రమించే ప్రయత్నం చేయగా అప్పటి రెవిన్యూ అధికారులు చెరువు పోరం బోకు భూమి ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు కూడా జరిచేసారు..అయినా సరే అధికారులు మారితే చాలు ఆక్రమించడానికి రెడీ అవుతున్నారు.అతి పెద్ద చెరువు అయిన కలువాయి చెరువు అంతర్భాగమే ఈ చెరువు పోరంబోకు భూములు ను అయినా కాపాడాలని అధికారులను గ్రామస్థులు కోరుకుంటున్నారు.. వివరణ... విఆర్ఓ కి చెరువు పోరంబోకు స్థలం ఆక్రమిస్తున్నారు అని తెలుపగా వీఆర్వో అక్కడికి తలారిని పంపించి ఆక్రమణను ఆపుతాను అని తెలిపారు.

అమృత్ పథకంలో భారీ స్థాయిలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు, వివిధ వర్గాల వారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, గత ఐదేళ్ల కాలంలో జరిగిన విధ్వంసం పై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్ రెడ్డి కల్యాణ మండపంలో పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. అమృత్ పథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం ఉందని, కూల్చవద్దని, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమిషనర్, తహసీల్దార్ లకు ఏప్రిల్ 10, 2020న జర్నలిస్టులు అందజేసిన లేఖను, అదే రోజు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీ రాత్రి జరిగిన విధ్వంసం, మందాడి చెరువులో వాటి శిదిలాల వీడియోను ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్ క్లబ్ వద్దని జర్నలిస్టు వారించినా మాజీ ఎమ్మెల్యే పెడ చెవిన పెట్టారని, 11వ అర్ధరాత్రి కూల్చి, 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు, మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్ లో జరిగిన అవినీతి కనబడకుండా ఉండటానికి, జర్నలిస్ట్ లు అడ్డు పెట్టుకొని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని వారి నమ్మించి వారిని మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్ట్ లు మౌనంగా ఉండటంతో అప్పట్లో ఏ పేపర్, టివి లలో ఈ వార్త వెంటనే రాలేదని తెలిపారు. ప్రభుత్వ ఆస్థి అయిన పైలాన్ ధ్వంసం అయితే ఆ పైలాన్ ని ఆఫ్ట్రాల్ అంటూ ప్రతాప్ రెడ్డి మాట్లాడాటం దుర్మార్గం అన్నారు. రూ.57.92 కోట్లతో అమృత్ పథకం టెండర్లను కేఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందని, ట్యాంకులు మాత్రమే కట్టారని, 160 కిలోమీటర్ల పైప్ లైన్లకు గాను 83 కీమీ పైప్ లైన్ వేయకుండా రూ.13 కోట్లు దోచుకున్నారని,ఈ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్ళాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్ లైన్ వేయకుండా తాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లు నీటి ట్యాంకర్ల తో రూ.9.55 కోట్ల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడం వలన అమృత్ పథకం క్రింద ప్రజల నుండి వసూలు కావలసిన నీటి పన్ను 4.51కోట్లు కోల్పోవలసి వచ్చిందన్నారు. దీని వలన రూ.27 కోట్ల తాగునీటి బారం మున్సిపాలిటీపై పడిందన్నారు. అమృత్ పథకానికి మున్సిపాలిటీ రూ.51.92 కోట్ల రుణాలు తెచ్చిందని, అసలు తీర్చకపోగా ఇప్పటికీ వడ్డీ చెల్లిస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదని తెలిపారు. కావలి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగితే కౌన్సిల్ కు అన్నీ తెలుస్తాయని, ఎన్నికలు జరగకుండా చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి దన్నారు. ప్రెస్ క్లబ్ కోసం అమృత్ పైలాన్ ధ్వంసం చేసిన ప్రతాప్ కుమార్ రెడ్డి ఐదేళ్లలో పైలాన్ ఎందుకు కట్టించలేక పోయాడని ప్రశ్నించారు. ఇదే అమృత్ పైలాన్ ను నా సొంత నిధులతో శంకుస్థాపన చేసి నిర్మిస్తాని తెలిపారు. 94 శాతం అమృత్ పథకం పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారని, కానీ పనులు మాత్రం చేయలేదని, దోషులను శిక్షించేందుకు విజిలెన్స్ కమిటీ వేద్దామా? అని ప్రజలను ప్రశ్నించారు. నీటి శుద్ధి ప్లాంట్ 84 శాతం పూర్తి చేశారని చెబుతున్నా పనులు చేయలేదని, ఇక్కడా డబ్బులు దోచేశారని తెలిపారు. ఉదయగిరి రోడ్డులోని జాతీయ రహదారిపై మున్సిపాలిటీ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి వచ్చే పైప్ లైన్ ధ్వంసం చేశారని, దీని విలువ 7.40 కోట్లు అని, ఎలాంటి నష్ట పరిహారం జాతీయ రహదారి సంస్థ నుండి రాబట్ట కుండా కాంట్రాక్టర్లతో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కుమ్మక్కు అయ్యాడని మండిపడ్డారు. దానిని ప్రస్తుతం రికవరీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఒక్క తాగునీటి పథకం లోనే రూ.35 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలోదూసుకెళ్తుందని తెలిపారు. ఏడాది లో జరిగిన అభివృద్ధి ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. దగదర్తి మండలంలోని కౌరుగుంట నుండి కావలి రూరల్ మండలంలోని లక్ష్మీపురం వరకు గల రైల్వే గేట్ల వద్ద ఆర్వోబి, ఆర్ యుబి ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, పలు చోట్ల రైల్వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూ. 13.48 కోట్లతో కావలి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.అలాగే అమృత్ 2.0 కు రూ.15.26 కోట్లు, యుఐడిఎఫ్ నిధులు 22.8 కోట్లతో పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కావలి లో చిరు వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేందుకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 360 షాపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల షాపులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నూతన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని, టౌన్ హాల్ నిర్మాణానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి ఇంటి నుండి 100 శాతం చెత్తను సేకరిస్తున్నామని, బిన్ ఫ్రీ సిటీగా మారుస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా మరమ్మత్తులకు నోచుకోని ఉదయగిరి బ్రిడ్జికి మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనేక చోట్ల సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, భాష్యం స్కూల్ నుండి మున్సిపల్ ఫ్లాట్స్ వరకు 27.5 కోట్లతో జాతీయ రహదారిని విస్తరిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన కావలి - తుమ్మలపెంట రోడ్డు, దగదర్తి - బుచ్చి రోడ్డులకు మోక్షం కలిగిస్తూ కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయిస్తున్నామని, త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన మాగుంట పార్వతమ్మను స్మరించుకుంటూ కావలి ట్రంకు రోడ్డుకు మాగుంట పార్వతమ్మ రోడ్డుగా ప్రభుత్వం తో జీవో జారీ చేయించడం జరిగిందన్నారు. 58.82 కోట్లతో ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో రోడ్ల పనులు చేపడుతున్నామని తెలిపారు. రైతులకు సాగునీరు అందించే డిఆర్, డిఎం ఛానల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మెట్ట ప్రాంతానికి కూడా రెండో పంటకు నీరు అందించడం జరిగిందని తెలిపారు. రూ.48.48 కోట్లతో పంచాయతీ రాజ్ పనులు చేస్తూ ఉన్నామని తెలిపారు. జల జీవన్ మిషన్ తో గ్రామాల్లో ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందిస్తున్నామని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపెడుతున్నామని, కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రూ. 24 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏరియా హాస్పిటల్ లో సౌకర్యాల కల్పన కోసం రూ.44 లక్షల ఎంపీ నిధులతో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. రైతు బజార్ ను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి రూ.38 లక్షలతో పనులను చేపట్టినట్లు తెలిపారు. కావలి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, కావలిని కాపు కాస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

బిల్లు బారెడు ....నిర్వహణ అసలే లేదు
విద్యుత్ లైన్ మాన్ నిర్లక్ష్యంతో చీకట్లో ప్రజలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో రోజు ప్రజలు చీకట్లో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది ఆకాశంలో మబ్బులు లేసి చినుకులు ప్రారంభమై భూమిని చేరోలోపే కరెంటు కోత అదేవంటే కరెంటు వాళ్ళు చెప్పే సాకులు అంతా ఇంతా కాదు అది తెగిపోయింది ఇది తెగిపోయిందిఅంటూ ఏదో ఒక బజారులో సర్వీస్ వైరు తెగినా కూడా గంటల కొలది కరెంటు కోతలు విధిస్తూ ప్రజలను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారు అయితే బిల్లును మాత్రం బారెడు బారెడు వస్తున్నాయి.మన అవినీతి లైన్ మాన్ మాటలు విన్న ఒక వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు కరంటు బిల్లు కట్టడం కోసం తాను నీళ్లు తొలుకునే ఆటో అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.ఈ కొత్త మీటర్లు బిగించిన సమయంలో వ్యాపారులకు ప్రజలకు అవగాహన కలిగించవలసిన స్థానిక సిబ్బంది విలాసాలలో మునిగి ఉండటం వలన ప్రజలకు అవగాహన కలిగించడం కరువైపోయింది గతంలో వైర్లకు అడ్డం రాకుండా చెట్లు కొట్టుకోవడం ట్రాన్స్ఫార్మర్ల దగ్గర పిచ్చి మొక్కలు మొలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం వర్షాలు పడుతున్న సమయంలో ఇనప స్తంభాలకు మరియు మెయిన్ వైర్లు పోయే పరిసరాలను ముందుగానే చెక్ చేసుకుని కరెంటుకు అంతరాయం కలగకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టేవారు ఇప్పుడు ఆ దాకలే లేవు ఎప్పుడు చూసినా మీ ఇంట్లో పుట్టినరోజు ఫంక్షన్ 3000 కట్టండి మీ ఇంట్లో ఎవరైనా చనిపోయిన వ్యక్తి బాక్స్ లో ఉంచుతున్నారా ఒక నాలుగు వేలు కట్టండి మీ చంటి బిడ్డ పుట్టినరోజు ఫంక్షన్ హ ఒక 5000 ఇవ్వండి కొత్తగా ఇల్లు కట్టుకుంటున్నారా లైన్ మీద వైర్లు వేసుకోండి ఎంతోకొంత ఇవ్వండి ఇలాంటి పరిస్థితులే తప్ప ప్రజలకు అవగాహన కల్పించి సక్రమమైన విధానంలో ప్రజలకు సేవ చేయాలి సరైన సర్వీస్ అందించాలి అనే ఆలోచన లేదు ఎవరైనా ఒకరిద్దరు సిబ్బంది పనిచేస్తుంటే వాళ్ళని బెదరగొట్టడం ఇక్కడ తీసేసిన మీటర్లు తీసుకెళ్లి మరో దగ్గర బిగించడం ఇలాంటి పనులు చేసుకుంటూ విద్యుత్ సిబ్బంది పట్ల విద్యుత్ శాఖ పట్ల ఒక రకమైన చులకన భావన రావడానికి కేంద్ర బిందువుగా మారిన వ్యక్తి వల్ల ఆ శాఖకు అప్రతిష్ట మూట కట్టుకున్న పరిస్థితి ఏర్పడింది ఇదంతా పై అధికారులకు తెలియదా అంటే తెలుసు కానీ ఏం చేయాలి మందలిస్తే ఆ ఒక్క గంటతర్వాత యధామావులు గతంలో కరేడు సబ్ స్టేషన్ లో ఆపరేటర్గా పని చేస్తున్న వ్యక్తి ని తమ పనులకు ఉపయోగించుకోవడం వలన రెండుసార్లు గాయాలై ప్రాణాల మీద తెచ్చుకున్న పరిస్థితి ఏర్పడి ఇప్పటికి చికిత్స పొందుతున్నాడు అదలా ఉంటే మండల పరిధిలోని మరో సబ్ స్టేషన్ నందు పనిచేస్తున్న వ్యక్తితో పనులు చేపిస్తూ తాను మాత్రం ఒళ్ళు కదలకుండా చక్కగా అందిన కాడికి దోచుకుంటున్నారు ఒకవేళ షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేయవలసిన వ్యక్తి అర్ధరాత్రి సమయంలో మరియు కరెంటు పోయిన సమయంలో పెద్ద పెద్ద స్తంభాలు ఎక్కి ఏదైనా ప్రమాదం వాటిలితే అతను కుటుంబానికి భరోసా అతను ఉపయోగించుకుంటున్న వ్యక్తి ఏమైనా భరోసా కల్పించగలరా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఇలాంటి వ్యక్తులకు కట్టడి చేసి నివరించక పోతే ఉలవపాడు ప్రజలు గతంలో లాగా మళ్ళీ రోడ్ ఎక్కి కరంట్ ఇవ్వండి బాబోయ్ అంటూ అని వేడుకోవాలిసిందే..

అమీర్ భాయ్ పదవి విరమణ ఘన సన్మానం

ఎమ్మెల్యే పాశిం చేతుల మీదుగా సత్కారం

విశాలాంధ్ర -మనుబోలు:రెవిన్యూ డిపార్ట్మెంట్లో సీనియర్ అసిస్టెంట్ స్పెషల్ కలక్టర్ మే 31 పదవి విరమణ చేసిన ఎస్.కె అమీర్ భాషను పలువురు అభినందించి సత్కరించారు. రెవెన్యూ శాఖలో మచ్చలేని ఉద్యోగ పేరుతెచ్చు కున్నారని కితాబునిచ్చారు. గూడూర్ టౌన్లో సిరామిక్ కాలేజీ రోడ్. మాలవ్యనగర్ కాస్మోపాలిటిక్స్, కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పండుగ వాతావరణం లో జరిగింది.ముఖ్య అతిధి గా విచ్చేసిన గూడూరు శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఎస్ కే అమీర్ భాషను సత్కరించి అభినందించారు. రెవిన్యూ శాఖకు,అమీర్ భాష వన్నె తెచ్చారని ఆయన సేవలో అమోగమన్నారు. ఆయనను ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు.ఈ సన్మాన కార్యక్రమంలో టీజీపీ స్పెషల్ కలెక్టర్ ఎస్.కె హుస్సేన్ భాష, డిప్యూటీ కలెక్టర్ మురళి, పదవి విరమణ చేసిన తాహసిల్దారులు పరంధామయ్య, కృష్ణమూర్తి, ముత్యం నరసింహులు, ఎస్ మల్లికార్జున రావు, కోట తాహసిల్దార్ కాటూరి జయ జయ రావు, చైర్మెన్ గాలి రామ కృష్ణారెడ్డి.వై ఎస్సార్ సి పి నేత కోడూరు మీరారెడ్డి.అనమాల ప్రభాకర్ రెడ్డి.పలువురు డిలర్లు.ఉద్యోగులు విచ్చేసి అమీర్ భాషను సత్కరించారు.కుటుంబ సభ్యులు అల్లుడు కూతురుషేక్ వినయతుల్లా భాను.కొడుకు, కోడలు షేక్ మహమ్మద్, ఖలీద్ రేనా.పలువురు రెవెన్యూ ఉద్యోగులు బంధువులు స్నేహితులు.కుటుంబ సభ్యులు. విచ్చేసి అమీర్ భాషకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి రెవిన్యూ ఉద్యోగులకు పదవి విరమణ చేసిన ఎస్కే అమీర్ భాష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎన్డీఏ కూటమిప్రభుత్వం సుపరిపాలనపై గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర -ముత్తుకూరు : కేంద్రంలో ఎన్డీఏ కూటమిప్రభుత్వం ఏర్పాటు ఏడాది అయిన సందర్భంగా ప్రభుత్వ సుపరి పాలనపై జనసేన సర్వేపల్లి నియోజక వర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏడాది క్రితం అంధకారంలో ఉండి, రాక్షస పాలన కొనసాగిస్తూ అవినీతి అక్రమాలకి అడ్డు ఆపు లేకుండా అమాయకుల పైన ఎస్సీ, ఎస్టీల పైన మైనారిటీల పైన దాడులు గత ప్రభుత్వం చేసిందన్నారు .అన్యాయంగా కేసులు, కోట్ల రూపాయలు విలువ చేసే ప్రజాధనాన్ని కొల్లగొట్టి రాజధాని లేని రాష్ట్రంగా,పోలవరం ప్రాజెక్టు పూర్తికాని అభివృద్ధి ,నిరుద్యోగంతో చెడు వ్యసనాలకు బానిసలైన యువత, రైతులకి గిట్టుబాటు ధర లేక సాగునీరు, తాగునీరుకి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిందన్నారు. ప్రజలందరూ కూటమి వైపు నిలబడి కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించినటువంటి రోజు జూన్ 4 అని తెలిపారు. ఇప్పటికి ఏడాది పూర్తి ఫోటోలు ప్రభుత్వం పూర్తి చేసుకుందన్నారు.ఈ తరుణంలో పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంక్రాంతి, దీపావళి పండుగలను ఒకేరోజు రెండు పూటలా జరుపుకునే విధంగా ఒక ప్రణాళికను రచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, చల్లా చెంచయ్య, మణి, రామిరెడ్డి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారికి సోమవారం సందర్భంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. భగవాన్ వెంకయ్య స్వామికి విశ్వనాథ స్వామికి అన్నదాన కార్యక్రమానికి ఉపయోగకరమైన రూ. 20 వేల విలువ చేసే నూతన వంట పాత్రలను కయ్యూరు సుధాకర్ రెడ్డి సుమతి కుటుంబ సభ్యులు చరిష్మా, కార్తీక్ ఆలయ అర్చకులు శ్రీనివాసులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వంట పాత్రలు బహుకరించిన కయ్యూరు సుధాకర్ రెడ్డికి సుమతికి ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

యోగాతో ఆరోగ్యం..మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగమణి

విశాలాంధ్ర -ముత్తుకూరు : యోగా చేయడంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగమణి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ముత్తుకూరు పంచాయతీ చెందిన మహిళలు, స్కూల్ విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 21వ తేదీన యోగా దినోత్సవం పురస్కరించుకొని అనేకమందికి యోగ పై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన వారిని యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయడం జరిగిందన్నారు. యోగా శిక్షణగా మండలంలోని ఉన్నత పాఠశాలల పిఈటి టీచర్లు శిక్షణ ఇస్తున్నారని ఆమె తెలిపారు.

వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖి

విశాలాంధ్ర -జలదంకి :మండలంలోని చామదల గ్రామంలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు ఆధ్వర్యంలో, జలదంకి మండల వ్యవసాయ శాఖ సారథ్యంలో మంగళవారం వికసిత్ కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలతో రైతులు ముఖాముఖి కార్యక్రమం జరిగింది. పంటల సాగు, సస్యరక్షణ, నూతన వంగడాలు, వ్యవసాయ పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలు విషయాలపై రైతన్నలు శాస్త్రవేత్తల నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఖరీఫ్ సీజన్‌కు అనువైన పంటల గురించి శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ లోకేష్ బాబు, విస్తరణ విభాగ శాస్త్రవేత్త ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించారు. రైతులు, యువత సంక్షేమం కోసం కృషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న కార్యకలాపాలను తెలియజేశారు. వ్యవసాయ పరిశోధన స్థానం నెల్లూరు సీనియర్ శాస్త్రవేత్త సిహెచ్ శ్రీలక్ష్మి ఎడ గారు, రబీ సీజన్లో వేసుకునే అనువైన రకాల గురించి తెలియజేశారు. వరిలో చిరు సంచుల ప్రదర్శనలో ఉన్న రకం ఎన్ ఎల్ ఆర్ 3648, జింక్ పుష్కలంగా లభించే ఎన్ ఎల్ ఆర్ 3228 వరి రకాల గురించి తెలిపారు .జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి యు. శైలజా కుమారి మాట్లాడుతూ రైతులు కచ్చితంగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వాటికి అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు.ఎరువులను మొక్కలు తీసుకునే శక్తిని పెంపొందించడం కోసం ద్రవ రూప ,జీవన ఎరువులను వాడుకోవాలని సూచించారు. జీవన ఎరువుల ప్రాముఖ్యత, సమగ్ర కలుపు, ఎరువులు, పురుగులు, తెగుళ్ల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి శివ నారాయణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రైతులకు తెలియజేశారు.జలదంకి మండల వ్యవసాయ శాఖ అధికారిని శైలజ ఫార్మర్ ఐడి గురించి, ఐడి ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

వీధి లైట్లకు మరమ్మతులు : సర్పంచ్ అమరేశ్వరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :మండలంలోని పోలినేనిపాలెంలో వీధి లైట్లు మరమ్మతులకు గురికావడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి మంగళవారం మరమ్మతులు గురైన వీధి లైట్లను సిబ్బంది చే మరమ్మతులు చేపించారు. అవసరం అయిన చోట కొత్త వీధిదీపాలు వేసినట్లు సర్పంచ్ అమరేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అమరేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టి కి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు అనుమోలు సుబ్బారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి-ఎంపీడీఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ సచివాలయం 1 కా ర్యాలయంలో సచి వాలయ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బందితో ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడంజరిగిందని ఎంపిడిఓ భవాని తెలిపారు. యోగా మాస్టర్ ట్రైనర్లు ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు.ఈ శిక్షణలో యోగా మాస్టర్ ట్రైనర్లు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది, తమ పరి ధిలోని గ్రామాలలో నమోదైన వారికి యోగాలో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీ ఓ భవాని మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు.

వెన్నుపోటు దినం" పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసీపీనాయకులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ఈనెల నాలుగవ తేదీన (బుధవారం) నిర్వహించబడే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాలను వలేటివారిపాలెం వైసీపీమండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులుఅనుమోలు లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నాయకులు నలమోతు చంద్రమౌళి,చింతలపూడి రవీంద్ర,కట్టా హనుమంతురావు, ఇరుపని అంజయ్య మాట్లాడుతూ జూన్ 4వ తేదిన నేడు కందుకూరులో జరగబోయే "వెన్నుపోటు దినోత్సవ" కార్యక్రమాన్ని ఈ ర్యాలీలో పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా హనుమంతురావు,పొట్టేళ్ల క్రిష్టయ్య, పొట్టేళ్ల అంజయ్య, ఇరుపని వీర వెంకట సత్యనారాయణ,బి. శ్రీనివాసులు, మర్రి అంజయ్య పాల్గొన్నారు.

నేడు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ:వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంఉదయం గం.10:00లకు కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం "వెన్నుపోటు దినం" సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి నెల్లూరు రైల్వే స్టేషన్ ఫీడర్స్ రోడ్‌లోని వెటర్నరీ హాస్పిటల్ వద్ద నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లివినతి పత్రం సమర్పించడం జరుగుతుంది. కావున ఒకరు నియోజకవర్గంలోని కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రూరల్ నియోజకవర్గం సమాన్యయాకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

నేడు నెల్లూరు రూరల్ టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి నిరంతరం కృషిచేసిన నెల్లూరు రూరల్‌కు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు బుధవారం ఆత్మీయ విందు వి పి ఆర్ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేనకార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి వారి నుంచి సలహాలు సూచనలు తీసుకోమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు హాజరవుతారు. ఇప్పటికే నెల్లూరు రూరల్ పరిధిలోని మొత్తం 26 డివిజన్లో ముఖ్య నేతలు కార్యకర్తలకు రేపటి సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానాలు పంపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆత్మీయ విందులో పాల్గొంటారు.

అరుణాచలం గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు-డిఎం అనిల్ కుమార్

విశాలాంధ్ర-రాపూరు: పౌర్ణమికి అరుణా చలంలో గిరి ప్రదక్షణం వెళ్లే భక్తులకు గొప్ప సువర్ణ అవకాశం,రాపూరు,పొదలకూరు, కలువాయి, దక్కిలి మండల ప్రజలకు రాపూరు ఆర్టీసి డిపో నుండి ఈనెల 10 వ తేది ఉదయం 9 గంటలకు పొదలకూరు నుండి బస్సు బయలుదేరి రాపూరు,దక్కిలి మీదగా అరుణాచలంవరకు (వయా సిరిపురం గోల్డెన్ టెంపుల్) స్పెషల్ టూర్ ప్యాకేజీ (యుపి,డిఎన్) టికెట్ ద్వారా సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశారు. కలువాయి,పొదలకూరు, రాపూరు మరియు దక్కిలి ప్రజలు అన్ లైన్ డబ్లూడబ్లూడబ్లూ.ఏపిఎస్ఆర్ టిఎంసి అన్ లైన్.ఇన్ నందు తమ ప్రాంతం నుండి అరుణాచలం వరకు బస్సు 94206 సర్వీస్ నెంబరుకు రాను పొను టికెట్ ధర.1300లతో తమ టికెట్స్ రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. ఈ నెల మూడవ తేది 3 నకు ఇంకా 15 సీట్లు వున్నాయని రాపూరు డిపో మేనేజర్ వై అనిల్ కుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం :6303036216, 7205593111, 7382886451, 9959225651 సంప్రందించాలని డిఎం వై అనిల్ కుమార్ తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో యోగా ఆంధ్ర

విశాలాంధ్ర-కలువాయి:కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు కలువాయి మండలంకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో యోగాలో అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జిల్లా రాష్ట్ర స్థాయికి పంపించే విషయమై పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో జీవి రమేష్ బాబు ,మండల పరిషత్ సీరియస్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబు, ఏపీవో సునీల్, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్, ఎం సి ఓ జి వినయ్ కుమార్, సచివాలయ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి- ఆవాజ్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: అక్కచెరువు పాడు వద్ద నిర్మించి ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలను మంగళవారం ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రఫీ, షేక్ రషీద్‌లు మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీ గురుకుల పాఠశాల ను ఆటో నగర్ నుంచి అక్కచెరువుపాడుకు మార్చడం మంచి పరిణామం అన్నారు. కానీ ఇక్కడ మూడు బిల్డింగులు నిర్మాణం జరిగి ఉంటే కేవలం ఒక్కదానిలోనే చదువు చెప్పడం హాస్టల్‌గా దానినే వాడుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మరి కొద్ది రోజుల్లో స్కూల్ తిరిగి ప్రారంభమవుతున్నాయని ఆలోపు పూర్తిస్థాయి పనులు చేసి స్కూల్ కి చుట్టూ కాంపౌండ్ నిర్మాణం కూడా కట్టించాలని డిమాండ్ చేశారు. నగరంలో ఎన్నో పనులు మైనారిటీ గురుకులపాఠశాల ప్రారంభించిన తర్వాత మొదలైనాయని అవి నిర్మాణాలు కూడా పూర్తయి ఉన్నాయన్నారు.కానీ మైనారిటీ గురుకుల పాఠశాల మాత్రం సంవత్సరాలుగాపనులు జరుగు తున్నా యన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి వీలైనంత తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రూరల్ అధ్యక్షులు షేక్ నజీర్, ఆవాజ్ సభ్యులు నజీర్, జావీద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం :ఎంపిడిఓ నరేంద్ర దేవ్

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : యోగా చేయడం వలన మానసిక ఒత్తిడికి దూరంగా ఉండవచ్చు నని ఎంపీడీఓ నరేంద్ర దేవ్ అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలోభాగంగా మంగళవారం మండలంలోని చుండి సచివాలయంలోజరిగే యోగా శిక్షణా తరగతులను ఎంపిడిఓ నరేంద్ర దేవ్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అన్ని వయసు లవారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ యోగా మానవునికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యానికి, ఆరోగ్యకరమైన శరీరానికి, ఒత్తిడి నుంచి ఉపశమనానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. యోగా ద్వారా అంతర్గత సామరస్యాన్ని కనుగొనడం, ప్రశాంతమైన మనస్సు, మానసిక స్పష్టత, ఏకాగ్రత వంటివి మనిషికి కలుగుతుందని తెలిపారు.ధ్యాన పద్ధతులను నేర్చుకొని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ప్రశాంతతను అలవరసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, ఆరోగ్య పరిరక్షణ పై సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ వయసులకు చెందిన 30మంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెన్నుపోటు దినాన్ని జయప్రదం చెయండి :ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ చార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు.నేడు జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చెయండి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతోమంది పేదలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, వ్యాపారస్తులు, పెన్షనర్లు, వృద్ధులు ఎంతో నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఈ రోజు వారందరు రోడ్డును పడ్డారన్నారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఏడాదికి 20,000 ఇస్తామన్న రైతు భరోసా, నిరుద్యోగులకు నెలకు 3000 చొప్పున సంవత్సరానికి 36,000, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. అలాగే మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500, 50 ఏళ్ళు నిండిన మహిళలకు పెన్షన్‌అన్నారు, ఉద్యోగులకు ఐఆర్, పిఆర్సి అన్నారు. ఇలా అనేక హామీలు ఇచ్చివాటిని నెరవేర్చకుండా తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరిని మోసం చేసిందన్నారు.విద్యుత్ ఛార్జీలనుప్రభుత్వం విపరీతంగా పెంచి.ప్రజలను ఇబ్బందులకు గురి గురి చేస్తుండడంతో ప్రజలు ఆ బిల్లులను చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ ప్రజల పక్షాన నిలబడిపోరాటం నడిపిస్తూంది.కూటమి ప్రభుత్వం చేతిలో ప్రజలు ఎలా మోసపోయారో.. తెలియజేసేలా జూన్ 4వ తేదీ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజక వర్గంలో నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా నెల్లూరు నగర నియోజక వర్గానికి సంబంధించి నేడువిఆర్సి సెంటర్ నుండి ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుప్రజలతో కలిసి వెళ్ళి కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పకుండా విచ్చేసిఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-విడవలూరు : మంగళవారం శాఖ గ్రంథాలయం విడవలూరులో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ వ్యాస విజ్ఞాన శిబిరానికి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్జీవో శేఖర్, సురేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కథలు చెప్పుట పుస్తక సమీక్ష కథలు చదువుట,స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. శాఖ గ్రంథాలయం విడవలూరులో జరుగుతున్నటువంటి వేసవిజ్ఞాన శిబిరానికి తమ పిల్లలను పంపి వారికి బంగారు భవిష్యత్తు అందించాలని లైబ్రేరియన్ నిరూప కోరారు.

లక్ష్యాలను పూర్తి చేయండి

విశాలాంధ్ర-కలువాయి: ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు మండల పరిషత్ కార్యాలయం లో హౌసింగ్ పురోగతి పై మండల పరిషత్ అభి వృధి అధికారి వారి ఆదేశాల మేరకు హౌసింగ్ ఏఇ అక్మల్,సీనియర్ సహాయకులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ లకు మీటింగ్ నిర్వహించడం జరిగింది. యోగ డే మరియు ప్రోగ్రెస్ ఇంప్రూవ్ చేసి త్వరగా ఇళ్లు పూర్తి చేయవలసినదిగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ ఆపరేటర్ కిషోర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను పరిశీలించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం ముసునూరు రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. మొదటి లైన్ పై పట్టాలను తొలగించి బాక్స్ బ్రిడ్జి ఏర్పాటుకు అధికారులు పనులు ప్రారంభించారు. బ్రిడ్జి పనులను త్వరితిగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని రైల్వే అధికారులను ఎమ్మెల్యే కోరారు.

విడవలూరులో జోరుగా ఎడగారు వరినట్లు

విశాలాంధ్ర-విడవలూరు : మండల రైతులు ఎడగారు సాగులో నిమగ్నమయ్యారు ఈ సీజన్లో విడవలూరు మండలంలో 25 వేల ఎకరాల్లో ఒరిజినట్లు వేస్తుంటారు అయితే అత్యధిక విస్తీర్ణం లోతట్టు ప్రాంతాల్లో ఉండగా ఆ ప్రాంతంలో వరి కోతల సమయంలో వర్షాలు సంభవిస్తే తెచ్చుకోలేని పరిస్థితి కారణంగా భూముల్లో ఎడ గారు ఒరిస్సాకు చేపట్టేందుకు ఆసక్తి సూపర్ లేదు ఈ క్రమంలో మిగిలిన గ్రామాలైన పార్లపల్లి చౌకచర్ల వావిళ్ళ దంపూరు గాదెలదిన్నె వారిని దండిగుంట అలాగానిపాడు విడవలూరు అన్నారెడ్డి పాలెం ముదివర్తి ఊటుకూరు గ్రామాల్లో 70 శాతం మంది భూములను సదువు చేసి నాట్లు వేస్తున్నారు పది శాతం మంది భూములను చదువు చేసి విత్తనాలు నేరుగా పొలాల్లో చల్లగా మరి కొంతమంది గ్రామ సైడర్ను వినియోగించడం చేపడుతున్నారు ప్రస్తుతం పై గ్రామాల్లో వరి నాట్లు నాట్లు వేసే దానికి గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు ప్రస్తుతం కాస్తున్న ఎండలో దెబ్బకు సరిగా రావు పోవటంతో పశ్చిమ బెంగాల్ నుండి అధిక సంఖ్యలో వచ్చిన కూలీలు ప్లాట్లు జోరుగా వేస్తున్నారు వీరికి చాలా డిమాండ్ గా ఉంది ప్రస్తుతం కేఎన్ఎం 1638 7 33 ఒకటి సున్నా ఒకటి సున్నా రకాలు పంట వేస్తున్నారు.

నేడు విపిఆర్ ఫౌండేషన్ దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:దివ్యాంగులకు అండగా నిలుస్తూ.. వారి మదిలో సంతోషం నింపుతూ ఒక ఉన్నతాశయంతో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చేరుకుంది. బుధవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమంనిర్వహించనుండగావిపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళు చేరుకున్నాయి. ట్రై సైకిళ్ల పంపిణీ అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరగనుంది.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిరాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూపార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహకారంతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు, దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ పూర్తి చేయగా. ఆత్మకూరులో మంత్రి ఆనంతో ఆత్మీయ సమావేశం, ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ చేపట్టగా. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు,కావలి నియోజకవర్గాల్లో ఎంపీ వేమిరెడ్డి ట్రై సైకిళ్లు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ విలువ45 వేలకు పైనే ఉండగా. ట్రై సైకిళ్లు అందించడంతో పాటు వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 100 మంది దివ్యాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటివరకు పూర్తయిన నియోజకవర్గాల్లో దాదాపు 800 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం బుధవారం ఉదయం 10:00 గంటలకు నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో ఉన్న విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.